ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 09 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 252 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి 8 (ప్రజాజ్యోతి): కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో

మిగతా1 2లో..

## మహిళల శరీరంపై కామెంట్స్ చేస్తే అది లైంగిక వేధింపే

### కేరళ హైకోర్టు తీర్పు

కొచ్చి, జనవరి 8 (ప్రజాజ్యోతి): మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి

మిగతా 2లో..





నిత్యం నూతనంగా పత్రికా ప్రపంచంలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తూ ముందుకు సాగుతున్న ప్రజాజ్యోతి దినపత్రిక 2025 కాలెండర్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ దంపతులు బుధవారం రోజు ఆవిష్కరించారు



# 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం

### చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా

భుజంభుజం కలిపి అభివృద్ధికోసం నడుస్తా

- ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి
- ఏపీలో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ.రెండు లక్షల కోట్లకు పైగా ప్రాజెక్టులకు శ్రీకారం
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

విశాఖపట్నం,జనవరి8(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి.

మిగతా 2లో..



## కేటీఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం
కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
ఏసీబీ విచారణకు సహకరించాలని సూచన



హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం

మిగతా 12లో..

# నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా?

- ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏసీబీ దూకుడు
- నిధుల విడుదలపై అరవింద్ కుమార్‌కు ప్రశ్నలు
- కేటీఆర్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేశాం
- అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్
- ఈడీ విచారణకు బీఎన్ఎల్ రెడ్డి

హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేసు కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో



నోటీసులు అందుకున్న అప్పటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ బుధవాం ఉదయం ఏసీబీ విచారణకు వచ్చారు. దాదాపు మూడు గంటలుగా అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నించింది. ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం.. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుకు సంబంధించే ఏసీబీ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రూ.55 కోట్ల నిధులను విదేశీ కంపెనీకి

మిగతా 2లో..



# కేసులు అసలు .. సమస్యే కాదు

## ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు

### న్యాయంకోసం సుప్రీంలో నేను కొట్లాడుతా

### రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి

### బీఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కేటీఆర్ పిలుపు

హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి): కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో

మిగతా 2లో..

## పాలనపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కేసులు

### రేవంత్‌కు తగిన గుణపాఠం చెప్తాం : హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 8 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పాలనపై నిత్యం నిలదీసినందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డికి ఎలా గుణపాఠం చెప్పాలో మాకు తెలుసునని ఆయన అన్నారు. కేటీఆర్‌కు ఆపద వస్తే పార్టీ మొత్తం అండగా నిలబడుతది అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రాఫ్ దిగజారిపోతున్నది.. కాబట్టి ఇలాంటి కేసులు పెట్టి ప్రజలను డైవర్షన్ చేస్తున్నడు. కుట్రలో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టిండు. ప్రతి నాయకుడికి, కార్యకర్తకు ఆపదొస్తే బీఆర్ఎస్ ఎట్లా నిలబడ్డదో, పార్టీ మొత్తం కేటీఆర్ వెంట ఉంటది. లగచర్ల గిరిజన

మిగతా 2లో..

## సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

### క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ

హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్ యూనివర్సిటీ, స్పోర్ట్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.



## దేశంలో పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ కేసులు


### రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద స్క్రీనింగ్ టెస్టులు

న్యూఢిల్లీ, జనవరి 8 (ప్రజాజ్యోతి): దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు వైరస్ ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో హెచ్‌ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో

మిగతా 12లో..

# గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మే 1నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి



హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం

మిగతా 12లో..

## స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

### ఇస్రో కొత్త చీఫ్ నారాయణన్ వెల్లడి


తిరువనంతపురం, జనవరి 8 (ప్రజాజ్యోతి): ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో ఛైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప

మిగతా 2లో..

# అమెరికాలో మరోమారు కార్చిచ్చు

### లాస్ ఏంజిల్స్‌లో వేల ఎకరాలు దగ్ధం

### సురక్షిత ప్రాంతాలకు 30వేలమంది తరలింపు



న్యూయార్క్,జనవరి8(ప్రజాజ్యోతి): అమెరికాలో కుబేరులకు ఆవాసాలైన మూడు నగరాల్లో లాస్ ఏంజెలెస్ ఒకటి. ఇప్పుడు ఆ సిటీలోని అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని కార్చిచ్చు చుట్టుముట్టింది. దీంతో వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇక్కడ సంపన్నవర్గాలు నివసించే ది పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు 3000 ఎకరాలు దగ్ధమయ్యాయి. దీంతో 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలామంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి తరలివెళ్లారు. వీధుల్లో పొగ కమ్మేసింది. మరోవైపు ఒక్కసారిగా ప్రజలు రోడ్ల పైకి రావడంతో చాలాచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక్కడ కొండలపై ఉన్న రహదారులు ఇరుగ్గా ఉంటాయి. దీనికితోడు గాలులు ఎక్కువగా వీయడంతో మంటలు తొందరగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ

మిగతా 2లో..

## ఏకకాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఐటి దాడులు

### రియల్ లైఫ్ బంటి, బబ్లీ కేసులో ఐటీ సోదాలు

హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆంధ్ర, తెలంగాణలో సుమారు 12 ప్రాంతాల్లో ఐటీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌లో నాలుగు చోట్ల తనిఖీలు జరుగుతుండగా.. ఆంధ్రాలో ఎనిమిది చోట్ల సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఇళ్లతో పాటు మైన్స్

మిగతా 12లో..

## కింగ్‌ఫిషర్ బీర్ ప్రియులకు చేదువార్త

### కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేత

### యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ వెల్లడి

హైదరాబాద్, జనవరి 8 (ప్రజాజ్యోతి): ఇది బీర్ ప్రియులకు పెద్ద షాక్.. ముఖ్యంగా కింగ్ ఫిసర్ బీర్‌ప్రేమికులకు మింగుడు పడదు. తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూబీఎల్ ప్రకటించింది.

మిగతా 2లో..

# సంపాదకీయం

## రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ !

పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలోబియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేశాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ధ అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యం ఆటో, లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రానిదని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ.43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంతమందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం.ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు పేదరికం నుంచి బయటపడడం లేదో కూడా అధ్యయనం చేయాలి. ప్రభుత్వాలు కేవలం ప్రేక్షకపాత్రను వదిలి పనిచేయాలి.

## కింగ్‌ఫిషర్ బీర్ ప్రియులకు చేదువార్త


మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది. బీర్ల సరఫరా నిలిపివేతకు ఇది కూడా ఒక కారణమని కంపెనీ పేర్కొంది. తెలంగాణ నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని తెలిపింది. ఈ విషయాన్ని సెబీకి లేఖ ద్వారా తెలిపింది. కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ స్పష్టం చేసింది. నిజానికి తెలంగాణ రాష్ట్రంలో బీర్ల అమ్మకాలను పరిశీలిస్తే కింగ్ ఫిషర్ బ్రాండ్స్ 60 నుంచి 70 శాతం అధికంగా విక్రయం అవుతున్నట్లు తెలిపింది.

## అమెరికాలో మరోమారు కార్చిచ్చు

మొదటిపేజీ తరువాయి..

శాఖ వెల్లడించింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ స్పందిస్తూ.. 'చాలా నిర్మాణాలు కాలిపోయాయి. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టొచ్చుని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు' అని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు లాస్ ఏంజెలెస్ అగ్నిమాక అధికారి క్రిస్టిన్ క్రాలీ చెప్పారు. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ ÷ర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జోబైడెన్ ఇక్కడి కార్చిచ్చుపై స్పందించారు. తరచూ అప్‌డేట్లు తెలుసుకొంటున్నట్లు వెల్లడించారు. అక్కడి ప్రజలకు అవసరమైన అన్నిరకాల సాయాలను శ్వేతసౌధం చేస్తుందన్నారు. స్థానిక అధికారులతో తన బృందం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ÷ర్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ గ్రాంట్‌ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.



## పాలనపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కేసులు

మొదటిపేజీ తరువాయి..

రైతుల కోసం కేటీఆర్ ఎంతో కష్టపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటుగా అండగా నిలబడి, న్యాయం చేశాడు అని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాది కాలంలో ఏం చేసినవు నాయనా నువ్వు, పబ్లిక్ అటెన్షన్ డైవర్షన్ తప్ప అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. కేటీఆర్ మీద అక్రమ కేసు పెట్టి, అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేసి, పబ్లిక్ అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నవ్. లగచర్ల రైతులను అరెస్టు చేసి, 15 రోజులు డైవర్షన్ చేసినవు. అల్లు అర్జున్ పేరు మీద డైవర్షన్ టాక్టిక్స్ చేసినవు. దానికంటే ముందు తెలంగాణ తల్లి విగ్రహం మార్చి అదో 15 రోజులు డైవర్షన్. టీఎస్‌ను టీజీగా మారుస్తున్నా అని ఒక డైవర్షన్ టాక్టిక్స్. తెలంగాణ ఎంబ్లమ్ మారుస్తున్నా అని చెప్పి డైవర్షన్ టాక్టిక్స్. ఇవి తప్ప నువ్వు ప్రజలకు చేసిందేమైనా ఉన్నదా? నువ్విచ్చిన హామీలు అమలు చేసిందేమన్నా ఉన్నదా? కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాల పరిస్థితి ఏమైంది? అని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కిట్లు బంద్ అయిపోయినయి, న్యూట్రిషన్ కిట్లు బంద్ అయిపోయినయి. బతుకమ్మ చీరెలు బంద్ అయిపోయినయి, రైతుబంధు బందయిపోయింది, బీసీ బంధు బందయిపోయింది, దళిత బంధు బందయిపోయింది. ఉన్న పథకాలు బందు పెట్టుడు తప్ప నువ్వు కొత్తగా తెచ్చిందేమన్నా ఉన్నదా? రైతు భరోసా అన్నవు, అపుడేమో ఎకరానికి 15 వేలు ఇస్త అన్నవు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఒక్క పంటకు ఎకరాకు 5 వేలే ఇచ్చినవు. వానాకాలం ఎగ్గొట్టినవు. మళ్లీ ఇపుడు స్థానిక సంస్థల ఎన్నికలున్నయి గనుక మల్లొక్కసారి రైతుబంధు వేస్తాడు, తర్వాత ఎగ్గొడుతడు ఈ ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.

## కేసులు అసలు .. సమస్యే కాదు



మొదటిపేజీ తరువాయి..

భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు.
2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మొత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు దిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. దిల్లీకి కమిషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

## నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా?

మొదటిపేజీ తరువాయి..

హెచ్ఎండీఏ చెల్లించిన నేపథ్యంలో ఇదే విషయంపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారని సమాచారం. రూ.55 కోట్లు ఎఫ్ఈవో సంస్థకు చెల్లించిన నేపథ్యంలో విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక ఉన్న అసలు కోణం ఏంటి.. ఇది ఎవరి నిర్ణయం... నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా అంటూ అరవింద్ కుమార్‌కు ఏసీబీ వరుస ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ప్రశ్నలకు అరవింద్ కుమార్ కూడా కీలక సమాచారం చెప్పినట్లు సమాచారం. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద్ కుమార్ చెబుతున్న స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేస్తోంది.
55కోట్లు నిధుల విదేశీ అకౌంట్లు కు జమ చేయడం ఎవరి నిర్ణయం..ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎందుకు నిధులు రిలీజ్ చేశారు..కేబినెట్ అప్రూవల్ లేకుండా నిధులు రిలీజ్ చేయవద్దని మీకు తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.
కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగా కేటీఆర్ ఆదేశాలు ఇచ్చినా .. ఆ రూల్స్‌ను ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన బాధ్యత ఉంది కదా ?రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా .. బ్యాంక్ ఎలా నగదు బదిలీ చేసింది ?హెచ్ఎండీఏ పరిధిని మించి నగదు బదిలీ చేసింది.. మౌఖిక ఆదేశాలు కేవలం కేటీఆర్ మాత్రమే ఇచ్చారా లేక ఇంకా ఎవరైనా ఉన్నారా ?ఎఫ్ఈవోతో చేసుకున్న అగ్రిమెంట్ ఏంటి? అగ్రిమెంట్‌లోరాసుకున్న నిబంధనలు ఏంటి?గ్రీన్ కో స్పాన్సర్ షిప్ నుంచి వైదొలగడానికి కారణం ఏంటి ?ఒప్పందం ప్రకారం 2024 లో నిర్వహించాల్సిన రేస్ ఎందుకు నిర్వహించలేక పోయారు...? హెచ్ఎండీఏ కార్ రేసింగ్ కోసం కాకుండా .. ఇంకా వేటికైనా నిధులు రిలీజ్ చేశారా ?హెచ్ఎండీఏ నిర్ణయాల్లో చైర్మన్ పాత్ర ఏమైనా ఉంటుందా అంటూ ఇలా వరుసగా ఏసీబీ ప్రశ్నలు సంధించింది .
ఓవైపు ఏసీబీ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండగా.. మరోవైపు ఈడీ కార్యాలయంలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. ప్రధానంగా ఈ కార్ రేసులో హెచ్ఎమ్‌డీఏ పాత్ర స్వల్పంగా ఉన్నప్పటికీ స్పాన్సర్స్ చెల్లించాల్సిన డబ్బును హెచ్ఎండీఏ ఎందుకు చెల్లించాల్సి వచ్చిందని బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు.

## 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు. 'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ. 'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం విశాఖ పర్యటనలో భాగంగా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను మరో ఎత్తుకు చేర్చుతూ రూ.రెండు లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.. విశాఖ సభలో వర్చువల్‌గా వీటిని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇందులో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ విలువే రూ.1.85లక్షల కోట్లు. రహదారులు, రైల్వే పనుల అంచనా రూ.19.5 వేల కోట్లు. వీటితోపాటు మరో 10కి పైగా ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేసారు. అలాగే.. కొత్తగా నిర్మించిన, విస్తరించిన ఆరు రహదారులు, రైల్వే లైన్లు జాతికి అంకితం చేసారు. ప్రధాని మోదీ విశాఖ సభా వేదికగా 12కు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ఆరుకు పైగా రహదారులను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పనుల విలువ దాదాపు రూ. రెండు లక్షల కోట్ల పైమాటే. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్‌టీపీసీ రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. 57 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టును 1,600 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన, కృష్ణపట్నానికి సంబంధించిన ఇండస్ట్రియల్ నోడ్, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన.,ఆదోని పట్టణం నుంచి ఎన్‌హెచ్-167ను కలుపుతూ బైపాస్ రహదారి, కొండమోరు నుంచి పేరేచర్ల రహదారి విస్తరణ, సంగమేశ్వరం నుంచి ఆత్మకూరు వరకు రహదారి విస్తరణ, వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఎన్‌హెచ్-440 నాలుగు లేన్లకు విస్తరణ,ఎన్‌హెచ్-516 నుంచి పాడేరు బైపాస్ రహదారి నిర్మాణం,గుంటూరు నుంచి బీబీ నగర్ వరకు రైల్వే లైన్ డబ్లింగ్,మహబూబ్ నగర్ నుంచి కర్నూల్ మీదుగా డోన్ రైల్వే లైన్ డబ్లింగ్,గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ డబ్లింగ్, రూ.19,500 కోట్ల విలువైన రహదారులు, రైల్వే ప్రాజెక్టులు.. ఇంకా ఇతర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆయన రాష్ట్రాని రావడం ఇదే మొదటిసారి. ప్రధాని వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 1.5 లక్షల మందిని సమీకరించారు. సభ వేదికపై మోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయకుమార్ ఉన్నారు. ప్రధానికి కుడి వైపున గవర్నర్, ఎడమ వైపున ముఖ్యమంత్రికి సీట్లు కేటాయించారు.

## మహిళల శరీరంపై కామెంట్స్ చేస్తే అది లైంగిక వేధింపే

మొదటిపేజీ తరువాయి..

కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు. కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354ఏ, 509తో పాటు సెక్షన్ 120 కేరళ పోలీసు చట్టం ప్రకారం నిందితుడిపై తగిన ఆధారాలు ఉన్నట్లు హైకోర్టు తెలిపింది.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

మొదటిపేజీ తరువాయి..

గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా



తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

## గ్రామాలను బాల కార్మికులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):** బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని మంథన్ గోడ్ గ్రామంలో జిల్లా బాల రక్షక్ విభాగం వారు గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి బాలల హక్కుల



గురించి వాటిని కాపాడడం మనందరి బాధ్యత అని తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సభ్యురాలు కవిత మాట్లాడుతూ బాల్యవివాహాలు,బాల కార్మికులు, లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో గ్రామ ప్రజలందరి బాధ్యత అంటూ పిల్లలు ఏవైనా సమస్యలకు గురి అయితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం ఇవ్వాలని వారు 24/7 అన్ని వేళలో అందుబాటులో ఉంటామని తెలుపుతూ పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు స్కూల్ హెచ్ఎం,స్కూల్ పిల్లలు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సెక్రెటరీ, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది , జి నరసింహులు, కవిత, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలు పరిష్కరించండి

### అధికారులకు సూచించిన దేవరకద్ర ఎమ్మెల్యే

**అడ్డాకుల, జనవరి 8 (ప్రజాజ్యోతి)** గ్రామాలలో నెలకొన్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో




అధికారులు, మండలం లోని వివిధ గ్రామాల ప్రజలతో ముఖాముఖి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలోని ప్రజలు విద్యుత్, రోడ్లు, పెద్ద వాగుపై బ్రిడ్జి, చెక్ డ్యామ్ ల నిర్మాణాల గురించి ప్రస్తావించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్

**అడ్డాకుల, జనవరి 8 (ప్రజాజ్యోతి)** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ సూచించారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు



సైబర్ నేరాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళు మారిన టెక్నాలజీతో ఫోన్లు, కంప్యూటర్ సాధనంగా నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి వాట్సప్ కాల్ గాని, వీడియో గాని వస్తే స్పందించవద్దని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటిపి వివరాలు ఎవరికి చెప్పకూడదని, చదువుకున్న తల్లిదండ్రులు లక్ష్యంగా నేరగాళ్లు డిజిటల్ అరెస్టుకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉచిత ఆఫర్లను ఎరగా వేసి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు మానసిక వేదనకు, ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఫోన్లకు గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు, ఫోన్ చేసినప్పుడు లేదా మీరు మోసపోయినప్పుడు భయాందోళన చెందకుండా 100, లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని కోరారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రుల కలలను నిజం చేయడానికి మంచిగా చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, పోలీసులు, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):** బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం మఖ్తల్ మండలం జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గ్రామస్తులు ఎంపీ డీకే అరుణ ను మహబూబ్ నగర్ జిల్లా మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల మఖ్తల్ మండలంలో 6000 మందికి పైగా జనాభా తోపాటు 10 గ్రామాలు, రైల్వే స్టేషన్, ఎస్బిఐ బ్యాంక్, సబ్ పోస్ట్ ఆఫీస్, మరి ముఖ్యంగా రెండు జిల్లా కేంద్రాలకు వెళ్లే



రహదారులు, 167 జాతీయ రహదారి పక్కన ఉన్న జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మండలానికి కావలసిన అన్ని వసతులు గల జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని గ్రామస్తులు ఎంపీ డీకే అరుణకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి,సత్య,శ్రీనివాసులు, మాధవరావు,ఓంప్రకాష్ అనంత్ రెడ్డి,బాల్ రెడ్డి లింగారెడ్డి,దామోదర్,బాలరాజ్,రాజేందర్ రెడ్డి, అంజి,శేఖర్ రెడ్డి జైపాల్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి08:** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ






కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,దేవాదాయ,అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్,ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ,ఇంధన,గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం.పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం,భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు.సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది.చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు.దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 36 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు.నిర్దేశించిన గడువులోగా 150 ఎకరాలను గుర్తించి ఈ నెల 20 లోపు నివేదికలు అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల ఆర్. డి.ఓ.రాంచందర్ డి. ఆర్. డి. ఎ. మొఘలాప్ప సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నాగర్ కర్నూల్ జనవరి 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు తన ఛాంబర్ నుండి పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ %""""% రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కావలసిన ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల ఎంపికకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా భూమిని నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో గుర్తించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు, వివరించారు. జిల్లాలో ఉన్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూములను కూడా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో రుణ సదుపాయాలను కూడా కల్పించడం జరిగిందని, అదే తరహాలో మహిళా సంఘాల సభ్యుల గుర్తించి జిల్లాలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు ఉప



స్వయం సహాక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచి, గ్రామీణ ప్రాంతా అవసరాలతో పాటు మిగిలిన విద్యుత్తుతో ఆదాయ వనరులను సమకూర్చేలా భూసేకరణతోపాటు ముఖ్యమంత్రి ,మంత్రులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ లేనిదే అభివృద్ధి లేదు

### -విద్యార్థి దశలో సైన్స్ పై అవగాహన పెంపొందించుకోవడం పరిమాణం

### -రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి

**జడ్చర్ల : జనవరి 8 (ప్రజాజ్యోతి)** పూర్వీకుల ఆహారము గొప్ప ఆహారమని జొన్నలు సజ్జలు కొర్రల



వంటి చిరుధాన్యాలు తింటూ శ్రమిస్తూ తమ జీవనాన్ని కొనసాగించాలని సైన్స్ లేనిదే అభివృద్ధి లేదని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారుజిల్లాలో ప్రతిష్టాత్మకంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు జి చిన్నారెడ్డి పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్ లో ఎస్ వి కే యం అంతర్జాతీయ పాఠశాలలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి నేడు రెండవ రోజు సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ స్టాల్స్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆయన తిలకించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సెమినార్లో ఏర్పాటుచేసిన మిల్లెట్స్ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మిల్లెట్స్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా నేటి తరం విద్యార్థులు ఎంతో చక్కని ప్రతిభను కనబరుస్తున్నారని సైన్స్ జీవితంలో ఎంతో గొప్పదని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. కాగా ఈ యొక్క వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మండల విద్యాధికారి మంజుల దేవి ఉపాధ్యాయ బృందం తదితరులు పర్యవేక్షిస్తున్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన:మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి08:** నారాయణపేట జిల్లా కోత్తపల్లి మండలంలోని భూనిడ్ గ్రామానికి చెందిన మహిపాల్ గౌడ్, గత మూడు నాల్గు రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ కి గురికావడం జరిగింద.అట్టి





విషయం తెలుసుకున్న మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మహబూబ్నగర్ లోని ఎస్వీఎస్ హాస్పటల్ కి వెళ్లి మహిపాల్ గౌడ్ గారిని కలసి వారిని పరామర్శించిన వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కమేడ్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సాప్ప,గత నాల్గు రోజుల క్రితం అనారోగ్యం తో మృతిచెందారు.మాజీ ఏమ్మెల్యే ఎక్కమేడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ గారి ఇంటిదగ్గర కు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించారు.ఉమ్మడి మద్దూర్ మండల నాయకులు తదితరులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించిరు.



## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి శ్రేణులు

వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై మంగళవారం జరిగిన దాడిని ఖండిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను బిజెపి శ్రేణులు బుధవారం దహనం చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడానికి భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశంలో 20 కి పైగా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని, మా పార్టీ సిద్ధాంతాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధత తో వ్యవహరిస్తారన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే దేశంలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయాలను ధ్వంసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, తాబేటి వెంకట్ గౌడ్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, పొట్టి శ్రీనివాస్ గుప్తా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ సింగ్ మరియు బిజెపి సీనియర్ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీ.జే.వై.ఎం ఆధ్వర్యంలో సీ.ఎం దిష్టిబొమ్మ దగ్ధం

- బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా ధర్నా
- రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం

రాయపర్తి, జనవరి 8, ప్రజా జ్యోతి.రాయపర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా బి. జె .వై.ఎం.మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై నిన్న బీ.జే.పీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా బుధ వారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఒక్కొక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త బీ.జే.వై.ఎం కార్యకర్త ఒక నిప్పుకణంతో సమానం మేము తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఒక్కరు కూడా రోడ్డుమీద తిరగరు. అడుగడుగునా అడ్డుకుంటాము. మీ ప్రభుత్వ వైఫల్యాలను దాడులను దోపిడిని ప్రజల్లోకి తీసుకెళ్తాం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల పునాదులు కూడా మిగలవు అని హెచ్చరిస్తూ అధికారం ఉందని అడ్డగోలుగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోబీజేపీ రాష్ట్ర నాయకులు. కర్ర శ్రీనివాస్ రెడ్డి. బీజేపీ వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి. బీజేపీ జిల్లా నాయకులు. గడ్డం నరేందర్. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్. ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వాసు. మేరుగు శ్రీను. బీజేవైఎం మండలం కార్యదర్శి జక్కుల సందీప్. బీజేవైఎం నాయకులు. చిర్ర నాగరాజు. భాస్కర్ అనిల్.రాకేష్ పాల్గొన్నారు




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి రంగు కుమార్ గౌడ్

రాయపర్తి, జనవరి 8, ప్రజా జ్యోతి.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్క రమేష్ తండ్రి చుక్క కుమార్ బుధ వారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ భూక్య దీప్ల నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ పూర్ణచందర్,గ్రామ పార్టీ ఇంచార్జి సంకినేని ఎల్లస్వామి గ్రామ పార్టీ నాయకులు పాలేపు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు
- ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్





వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అందివస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.

మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లలో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో మూడు ప్రాంతాల్లో 31 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని, 55 ఎకరాల భూమి గుర్తించి సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నామని, మిగిలిన లక్ష్యాన్ని ఈనెల 20 లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్య దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎస్ ఈ ఎన్పిడిసిఎల్ మధుసూదన్, డిటీడబ్ల్యూ ఓ సౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల ఎం.డి.ఆర్.టి సంకల్ప దీక్ష



వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ టు బ్రాంచ్ ఏజెంట్లు బుధవారం భద్రకాళి దేవాలయంలో ఎం.డి.ఆర్.టీ సంకల్ప పూజ ఘనంగా నిర్వహించారు. లియాఫీ 1964 యూనియన్ అధ్యక్షుడు పబ్బ రాజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచి సీనియర్ మేనేజర్ హనుమంతు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి సన్నిధిలో ఎల్ఐసి ఏజెంట్ల వ్యాపార అభివృద్ధి కోసం సంకల్ప దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఎం హనుమంతు మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి ప్రజలకు ఎన్నో రకాల పాలసీలను అందిస్తుందని తెలిపారు. వీటిని ప్రజలకు వివరించి ఎక్కువ సంఖ్యలో కుటుంబాలకు భీమా పాలసీలు అందించి ఆర్థిక భరోసా ఇవ్వాలని ఏజెంట్లకు సూచించారు. తద్వారా ఏజెంట్లు సైతం అత్యధిక వ్యాపారం చేసి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లియాఫీ 1964 యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు పబ్బ రాజా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తండ అశోక్, ముఖ్య సలహాదారులు రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస చారి, శ్రీనివాస్, రఘునారెడ్డి, తిరుపతి, శ్రీను, సురేందర్, ఇంద్రారెడ్డి, సంతోష్, సుధాకర్, రవిబాబు, ప్రభాకర్, సంపత్, కుమారస్వామి, ప్రతిమ, శ్రావణి, సునీత, సరిత మరియు సుమారు వంద మంది బీమా సలహాదారులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్
డా. సత్య శారద

# నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలి

వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ అబ్బని కుంట యాకుబ్ పుర లోనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గదులు, పరిసర ప్రాంతాలు, వంటగదులను, విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ఆదేశించారు. డైనింగ్ హాలు పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అనునిత్యం పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా కిచెన్ గార్డెన్ ప్లాన్ చేసినట్లయితే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించిన వాళ్ళు అవుతామని స్కూల్ యజమానాన్ని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డ్రైనేజీకి మరమ్మతులు చేయించాలన్నారు. తాళం వేసి ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

గణపురం,ప్రజాజ్యోతి జనవరి 08: అయ్యప్ప నామస్మరణతో బుధవారం గణపురం మార్మోగిపోయిందిఅయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముల్లు కట్టుకొని మకర జ్యోతి దర్శనానికి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఉదయం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వరంగల్ కు చెందిన కరుణాకర్ గురు స్వామి చేతుల మీదుగా ఇరుముల్లు కట్టుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గణపురం మండల కేంద్రానికి చెందిన మార్క భద్రక్క, రమేష్ గౌడ్ దంపతుల కుమారుడు మార్క సాయి గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బిక్ష కార్యక్రమం అనంతరం డీజే ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు వెంటరాగా ఇరుముల్లు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ పొలిమేరల వరకు తరలి వెళ్లారు. శబరిమల వెళుతున్న 25 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు కుటుంబ సభ్యులు, బంధువులు ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యామ సుధీర్, మామిండ్ల కృష్ణస్వామి గౌడ్ మామిండ్ల మోహన్ గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ స్వాములు ఆవుల కిరణ్ పటేల్ సూర్యదేవర కార్తిక్, మార్క సాయి గౌడ్, లావుడ్య వినోద్, తాళ్లపల్లి హర్షవర్ధన్ గౌడ్, తిప్పని కుశాల్ గౌడ్, చెలుమల్ల ప్రవీణ్, పబ్బ రాకేష్, దుర్గం రోహిత్ తదితరులు ఉన్నారు.



## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

*అర్హులందరికీ సంక్షేమ పథకాలు
*కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్



బచ్చన్నపేట జనవరి 08 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్. అన్నారు.బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆయన విలేకరులతో,మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని,సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

రాయపర్తి, జనవరి 8, ప్రజా జ్యోతి. రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ జయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిఘా పర్యా వేక్షణలో ఉన్నందున ఇతరులు ఎవరైనా కళాశాల ప్రాంగణంలో మద్యపానం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టరీత్యానిరంగా పర్యటించబడుతుందని అన్నారు. కావున గ్రామ ప్రజలు యువకులు విద్యాభిమానులు సహకరించాలని ఆమె కోరారు.



## ముచినిపర్తిలో గ్రామ కమిటీ

చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 8, మండలంలోని ముచినిపర్తి గ్రామంలో బుధవారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇంగిలి నరసింహారావు ఉపాధ్యక్షులు కంకల రాయకమురు గోగుల రామ్ రెడ్డి దామెర సాంబయ్య కార్యదర్శి కొంకుల రవి కోశాధికారి అబ్బు సాంబ రెడ్డి సభ్యులు పేరు వాళ్ళ రాజేందర్ కొంకొండ శ్రీను దామెర రాయకుమురు అబ్బు తిరుపతిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాది జెడ్పిటిసి గౌరె సాగర్ పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కర్కపల్లి సబ్బిడికుంట పనులను ప్రారంభించాలి

మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం ప్రజాజ్యోతి జనవరి 08 భూపాలపల్లి జిల్లాలో 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలం కర్కపల్లిలో పూర్తిగా దెబ్బతిన్న సబ్బిడికుంట (ఉడుగుల కుంట) పనులను ప్రారంభించాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు...సబ్బిడీకుంట కొట్టుకపోయి 20 నెలలు అవుతోంది, రైతులపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు సరికాదని, సుమారు 80 లక్షల రూపాయల నిధులతో టెండర్ అయినప్పటికి పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు....లేని పక్షంలో రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.....



## టి ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 8, టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను ఎం ఈ ఓ ఎం ఈ ఓ, టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ఉపాధ్యాయులు బుధవారం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు పెద్ద పెల్లి యోగేంద్ర చారి ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, జనవరి 8 : ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, జనవరి 8 (ప్రజాజ్యోతి:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ దగ్గర్లో లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, ఎలెక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు అనీల్, ఇందిరా తదితరులు ఉన్నారు.



# విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన

కామారెడ్డి బ్యూరో, జనవరి 8 (ప్రజాజ్యోతి);కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ చౌరస్తా వద్ద, బుధవారం ప్రతిభా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో రోడ్డు భద్రత మాసోత్సవాలు-2025 ని పురస్కరించుకొని, హెల్మెట్ వాడకం, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలపై, వాహన చోదకులకు అవగాహన కల్పించినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మాసోత్సవాలు

కామారెడ్డి బ్యూరో, జనవరి 8 (ప్రజాజ్యోతి):రోడ్డు మీద నడిచే పాదాచారులు, విద్యార్థులు వాహనాల రాకపోకలు గమనించి అప్రమత్తంగా వ్యవహారించాలి అని. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకి హెల్మెట్ నీ ధరించటం వళ్ల అరికట్ట కలిగే ప్రమాదలగురించి చైతన్య పరచాలి అని జిల్లా రవాణా శాఖ అధికారి కె. శ్రీనివాస రెడ్డి విద్యార్థులని ఉద్దేశించి యస్. పి. ఆర్. కె పాఠశాల,బస్వన్నపల్లి గ్రా. రాజంపేట (మం.) లో రోడ్డు భద్రత మాసోత్సవలలో భాగంగా ప్రసంగించారు.ఈ కార్యక్రమ నిర్వహణకి సహాయ సహకారాలు అందించిన పాఠశాల యాజమాన్యంకి , సిబ్బందికి అభినందనలు తెలిపారు.. కార్యక్రమం లో భాగంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అఫ్రోజుద్దీన్ ,మహేష్ భీక్నూర్ టోల్ గేట్ వద్ద వాహనాలకి రిఫ్లెక్టీవ్ రేడియం స్టికర్స్ ప్రాధాన్యత వివరించారు. పలు వాహనాలకి రోడ్డు భద్రత ప్రాధాన్యత ప్రచార పత్రాలను వాహనాలకి అతికించారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎస్.హెచ్.జీల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై సమీక్ష



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, జనవరి 08 : మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు.

ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.

తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని, గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నందున వీటి పైన పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. దీనివల్ల ప్రభుత్వ భూములను పరిరక్షించుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు.

అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూ

మి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

# 1000 మెగావాట్ల ఉత్పత్తి

## త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం: డిప్యూటీ సీఎం భటి





కామారెడ్డి బ్యూరో, జనవరి 8 (ప్రజాజ్యోతి):స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రేడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 44 ఎకరాలు రెండు ప్రాంతాల్లో గుర్తించామని, మిగతా భూములు ఈ నెల 20 లోగా గుర్తిస్తామని తెలిపారు.వీడియో అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 150 ఎకరాలు మిగిలిన 22 మండలాల్లో భూములు సబ్ స్టేషన్ దగ్గర్లో గుర్తించాలని సూచించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్, విద్యుత్ శాఖ ఏఈ లు, ఏపిఎం లు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు. అటవీ, దేవాదాయ, ఇరిగేషన్, తదితర ప్రభుత్వ భూములు సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల దూరంలో కూడా పరిశీలించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, తదితరులు,కామారెడ్డి జిల్లా అటవీ అధికారిణి నిఖిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్.ఈ. ఎన్.శ్రావణ్ కుమార్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పైన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారితో *అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సమావేశం కావడం జరిగింది.నాగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులకు విడుదలైన 1.25 కోట్ల రూపాయలతో వెంటనే పనులు ప్రారంభించి అర్హులైన లబ్దిదారుల జాబితా కొత్తగా ఎంపిక చేసి వారికీ ఇండ్లను కేటాయించాలని సూచించడం జరిగింది.నగర ప్రజా ఆరోగ్యం, అవసరాలకు అనుగుణంగా నిర్మించిన అహ్మది బజారు, ఖలీల్ వాడిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు అతి త్వరలో పూర్తి చేసి ప్రజాపయోగంలోకి తీసుకొచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.TUFIDC ఫండ్ కింద నియోజకవర్గనికి విడుదల అయిన 60 కోట్ల రూపాయలకు టెండరింగ్ పిలిచి త్వరతగతిన డివిజన్ల వారిగా పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది.నగరంలో కబ్జాలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కబ్జాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫుట్ పాత్ కబ్జాలు, రోడ్లపై విచ్చలవిడిగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు, తోపుడు బండ్లతో రోడ్ల పై వ్యాపారం చేస్తున్న వారికీ ప్రత్యేకంగా ఒక స్థలం కేటాయించాలని సూచించారు.స్మార్ట్ సిటీ కోసం కేంద్ర నాయకత్వంతో ఎంపీ గారితో కలిసి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు స్మార్ట్ సిటీ విధివిధానాలకు అనుగుణంగా ఇందూర్ నగరాన్ని తీర్చిదిద్దే బాధ్యత అందరిపైన ఉందని అందుకు ప్రజలందరు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ గారు ,R&B డిపార్ట్మెంట్ EE సురేష్ గారు , DE ప్రవీణ్ గారు ,మున్సిపల్ EE మురళి గారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల పని తీరుపై క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్

ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:నిజామాబాద్ పోలీస్ కమీషరేటు పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదు దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నారో ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ తెలిపారు. ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదుదారుల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను డీజీపీ కార్యాలయం నుంచి ప్రారంభమౌతుందన్నారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఫిర్యాదుదారుల నుంచి అభిప్రాయసేకరణ గురువారం ప్రారంభమౌతుందని ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం క్యూఆర్ కోడ్ పోస్టర్లను జనం రద్దీగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల ప్రారంభనికి కృషి చేస్తా

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్*



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అహ్మది బజార్, ఖలీల్ వాడిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ గారితో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అహ్మది బజార్ లో 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి అయ్యి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న ప్రారంభం కాకపోవడం తో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు.97 షాటర్స్ తో నిర్మాణం అయినా మార్కెట్ నాన్ వెజ్ కు 38,జనరల్ కు 59 చొప్పున విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయి అని ప్రజలకు త్వరలో అందుబాటులోకి వచ్చేల చర్యలు తీసుకుంటాం అన్నారు.ఖలీల్ వాడిలోని మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు 4.50 కోట్ల వ్యయంతో దాదాపు పూర్తి కావడం జరిగిందని అన్నారు మిగిలిన పనులకు 1.50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు త్వరలో పనులు పూర్తి చేసేల చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు.మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో నాన్ వెజ్ 32,ఫ్లవర్ & ఫ్రూట్స్ 16,వెజ్ 64 స్టాల్స్ ను మున్సిపల్ విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయి అని అన్నారు.మార్కెట్ల ప్రారంభం ఆలస్యనికి గల కారణాలు కమీషనర్ గారిని అడిగి తెలుసుకున్నారు, చట్టపరమైన విధివిధానాలు పూర్తి చేసి అతి త్వరలో మార్కెట్ ప్రారంభనికి కృషి చేయాలనీ సూచించారు.ప్రజా ఆరోగ్యం, అవసరలకు అనుగుణంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను త్వరలో ప్రారంభించేల కృషి చేస్తానని దీనికి అందరు సహకరించాలని కోరారు, నిజామాబాదు కార్పొరేషన్ ను తెలంగాణలో ఆదర్శవంతంగా మొదటి స్థానంలో నిలపడేలా కృషి చేయాలన్నారు దీనికి నగర ప్రజలందరు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE మురళి , R&B డిపార్ట్మెంట్ AE సాయి కుమార్,మున్సిపల్ Retd. EE రషీద్ మరియు మున్సిపల్ సిబ్బంది, బీజేపీ కార్పొరేటర్లు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో.. అక్రమ మట్టిరవాణా

తవ్వకాలే ధ్యేయంగా,లాభార్జనే మార్గంగా
మట్టి బకాసురులు చెరువులను చేరబడుతున్నారు
ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లాభం అర్జిస్తున్నారు
ఈ తతాంగం రాత్రి 10 నుండి ఉదయం 5 గంటల వరకు
శాఖా పరమైన అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు

నర్సాపూర్,హత్నూర(ప్రజాజ్యోతి)మట్టి బకాసురులు చెరువులను చెరబడుతున్నారు.ప్రభుత్వ ఖజానాకు గడ్డి కొడుతూ లక్షలాది రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తూ లాభాన్ని అర్జిస్తున్నారు.మట్టి తరలించాలంటే శాఖా పరమైన అనుమతులు తప్పనిసరి కానీ అనుమతులు లేకుండా అక్రమార్జనే ధ్యేయంగా మండలంలో మట్టి తవ్వకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.రాత్రి వేళలో జోరుగా సాగుతున్న మట్టి రవాణా.మండల పరిధిలోని తుర్కల ఖానాపూర్ గ్రామ చెరువులో నుండి రాత్రి వేళలో విచ్చలవిడిగా తమదైన శైలిలో అక్రమార్కులు జోరుగా మట్టి తవ్వకాలు మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండానే రాత్రి వేళలో అధికారుల కళ్ళు కప్పి సుమారుగా వందల సంఖ్యలో అక్రమ మట్టి రవాణా దోపిడీ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు.హిటాచి సహాయంతో టిప్పర్ల ద్వారా విచ్చల విడిగా మట్టి తరలిస్తూ లక్షల రూపాయల ఆదాయాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.గుట్టుచప్పుడు కాకుండా ఈ తతాంగం గత వారం పది రోజులుగా రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మట్టిని తోడేస్తున్నారు.కుంటలు,చెరువులు ఏవైతేనేమి తవ్వకాలె ధ్యేయంగా,లాభార్జనే మార్గంగా విచ్చలవిడితనాన్ని ప్రదర్శిస్తున్నారు. మండల సమీపంలోని గ్రామాల్లోనే ఇలా ఉంటే మారుమూల ప్రాంత గ్రామాలలో ప్రభుత్వ చెరువులు,కుంటలను కాపాడేది ఎవరని పలువురు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు గ్రహించి చెరువును సందర్శించి అక్రమ మట్టి రవాణాను అరికట్టేలా చూడాలని కోరారు





# యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## ఎస్సై బాలకృష్ణ

చిన్నకోడూర్, జనవరి8 (ప్రజా జ్యోతి):యువత చెడు మార్గంలో వెళ్లకుండా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని. ఎస్సై బాలకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని కిష్టపూర్ గ్రామానికి చెందిన పసుల రాజు కుమార్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ , రాజ్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మాట్లాడుతూ యువత కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ని యువకులు మద్యం డ్రగ్స్ సిగరెట్టు తదితర చెడువాసనాలకు వైపు వెళ్లొద్దన్నారు. నేడు జరుగుతున్న పరిణామాలపై యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు చేదోడువాదోడుగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు. కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులు అరుకాల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సై బాలకృష్ణ యువతను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎస్సై చూపిన మార్గంలో ప్రతి యువతీ యువకులు ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.



# శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : దుద్దెడ గ్రామంలోని చారిత్రక మహిమాన్విత శైవ క్షేత్రం శ్రీ స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని బుధవారము స్థానిక ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్టు చైర్మన్ మంచాల శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రముఖులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. జనవరి 24వ తేదీ శకటోత్సవం, జనవరి 25న దిష్టికుంబాలు, రథం ఆలయ ప్రదక్షిణం, మర్నాడు 26 జనవరి ఆదివారం రోజున స్వయంభూవునికి పార్వతీదేవితో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి భారీగా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అదే రోజు సాయంత్రం నిర్వహించే రథోత్సవంలో భక్తుల పెద్ద సం



# ఫుడ్ ఫెస్టివల్‌లో తీరొక్క రుచులు

## – ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్:08జనవరి(ప్రజాజ్యోతి): ఫుడ్ ఫెస్టివల్ తో పోషకాహారం ఉంటుందని, చిరుధాన్యాలతో ఆరోగ్యమని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తయారు చేసుకుని వచ్చిన వంటకాలను, పండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశంలో భాగంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషకాహారంలో విటమిన్లు ఉంటాయని, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. ఫుడ్ ఫెస్టివల్ వల్ల పౌష్టికాహారం పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. సర్వపిండి, జొన్న రొట్టే, చిరుధాన్యాలతో తయారు చేసి తీసుకవచ్చిన విద్యార్థులను , తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. పోషకాహారం తీసుకోవడంతో విద్యార్థులో రోగనిరోధకశక్తి పెరుగుతుందని, ఎదుగుదల ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యాను అందించినప్పుడే ఉన్నతశిఖరాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికళ, ఉపాధ్యాయులు సత్తయ్య, అమృతమ్మ, భాస్కర్, నాగరాజు, బాల్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీల నాయకులు దయానంద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశార్థకంగా గ్రామ, మండల కో- ఆర్డినేటర్ల భవితవ్యం

- 18,000 కుటుంబాల గ్రామం మండల కోఆర్డినేటర్ల దుర్భర దుస్థితి
- వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి
- సుమారు 15 ఏళ్లుగా వీధులకు ఎదురుచూపులు
- సాక్షర భారత్ గ్రామ, మండల కోఆర్డినేటర్ల సంఘం జిల్లా కార్యదర్శి దోగ్గల ఉదయ్ కుమార్

చిన్నకోడూర్ ,జనవరి 8(ప్రజా జ్యోతి):వయోజన విద్యార్థి కేంద్రాలు గత ఎన్నో ఏళ్లగా తెచ్చుకోవడం లేదు. గ్రామ మండల స్థాయి అక్షరాస్యత కార్యక్రమాలను వీధులను నిర్వహిస్తున్న గ్రామ మండల కో-ఆర్డినేటర్లు.ఎం. సి. ఓ.గ్రామ కోఆర్డినేటర్ల భవితవ్యం కేంద్ర ప్రభుత్వ అనాలోచితమైన నిర్ణయం వల్ల ప్రశార్థకంగా మారింది సాక్షర భారత్ ద్వారా అక్షరాస్యత కార్యక్రమాల ఆమలు కొనసాగిస్తారనే ఆశలు మళ్లీ చిగురుతాయి.. ఈ సందర్భంగా గ్రామ ,మండల కోఆర్డినేటర్లు సంఘం జిల్లా కార్యదర్శి దొగ్గల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాక్షర భారత్ ద్వారా పథకం అమలు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈపథకంలో కొనసాగిన వయోజన విద్యా కేంద్రాలు, గ్రామ ,మండల కో-ఆర్డినేటర్ల పరిస్థితి అగమ్య గోచారంగా మారింది. ఈ పథకాన్ని కొనసాగించని కారణంగా ప్రస్తుతం సాక్షర భారత్ కేంద్రాల. వి. సి. ఓ లు,ఎం .సి. ఓ లు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తామన్నారు..వయోజన విద్యా కేంద్రాలను పునః ప్రారంభించాలి.మళ్లీ యధావిధిగా వయోజన విద్యార్థి కేంద్రాలను. పునః ప్రారంభిస్తుందని ఎన్నో ఏండ్లగా ఆశలతో ఎదురు చూస్తున్నాం. గతంలో ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య వంతులను చేశాం. గత 15 ఏళ్లుగా కుటుంబాలు గడువగా దుర్భర



పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాపై ప్రత్యేక చొరవ చూపి తక్షణమే వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించి. గ్రామ ,మండల కోఆర్డినేటర్లను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# డ్రైవింగ్ చేస్తూ కరాటేలో బ్లాక్ బెల్టర్ గా శిక్షణ

## – ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్ గా సత్తా ఛాటిన కే.లింగం



దుబ్బాక, ప్రజా జ్యోతిబుషోడో మార్షల్ ఆర్ట్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సాయి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దుబ్బాక మండలం పద్మనాభుని పల్లి గ్రామానికి చెందిన కండ్లకొయ్య లింగం ఇటివల పాల్గొని సత్తా చాటగా, అతడీ కుమారుడు శివర్ధన్ సిక్స్ మార్షల్ ఆర్ట్ లో ప్రథమ స్థానంలో గెలిచాడు. ఈ సంధర్భంగా వారికి ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్ 2025 తరపున మెమెంట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కె .లింగం మాట్లాడుతూ ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్ 2025 లో బ్లాక్ బెల్ట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గత పదేళ్లుగా డ్రైవింగ్ చేస్తూ కరాటే శిక్షణను గ్రాండ్ మాస్టర్ డొక్కా గోపన్న వద్ద బ్లాక్ బెల్ట్ శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. తన కుమారుడు, కూతురికి చిన్నతనం నుండి కరాటే శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కరాటే శిక్షణలో తన కుమారుడు పట్టుదలతో కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మార్షల్ ఆర్ట్ లో బహుమతి సాధించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థినులకు కూడా కరాటే శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.సమాజంలో రోజురోజుకూ బాలికలపై దాడులు, అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. ఏ సమయంలో ఏ ఆపద వస్తుందో తెలియని పరిస్థితి. ఇలాంటి సందర్భంలో వాటిని ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం రాణిలక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కోసం పాఠశాల స్థాయి నుంచే ఉచితంగా కరాటేలో శిక్షణ నేర్చుకోవాలని సూచించారు. కరాటే శిక్షణలో తండ్రి,కొడుకులు ప్రతిభ కనబరచడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు.



# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

- గజమాలతో స్వాగతం పలికిన చిట్కుల మహిపాల్ రెడ్డి
- కళ్లకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు

మనోహరాబాద్, జనవరి 08 ( ప్రజా జ్యోతి ) మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. బుధవారం మైనంపల్లి హనుమంతరావుకు కళ్ళకల్ గ్రామ శివారులో గజమాలతో స్వాగతం పలికిన చిట్కుల మైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మైనంపల్లి జన్మదిన వేడుకల సందర్భంగా కళ్ళకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు దీవెనలు పొందారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మనోహరాబాద్ మండల కేంద్రంలో స్టేజి ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుల కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కేక్ కట్ చేశారు. మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ జావిద్ భాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోనే శిథిలమైన కాంగ్రెస్ కార్యకర్తలు



జహీరాబాద్, జనవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండలం తుమ్మన్ పల్లి గ్రామంలో ముస్తఫా మాట్లాడుతూ అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిపోయిన అంధకారం లోనే శిథిలమైన కార్యకర్తలు, పదేళ్లు జెండా మోసి భుజం కాయగాసిన భుజం మార్చారు. గాని ఎనాడు జెండాను మార్చలే మరువలే, ఇటువంటి కార్యకర్త లను గుర్తించేది ఎన్నడో ఈ రేవంత్ సర్కార్, నిజాయితీలో నిమగ్నమై ఉన్న కార్యకర్తలను నిప్పురవ్వల్ల తయారుచేసి నిలువెత్తున ఎదిగి కుర్చీలో కూర్చున్న రేవంత్ ఈ కార్యకర్తలను ఎప్పుడు కుర్చీలో కూర్చోబెడతాడో, కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్ర చేయక ముందుకే ఈ రేవంత్ సర్కార్ కనులు తెరుచుకుంటే మంచిది అని భావిస్తూనాను అని అన్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మెదక్ (ప్రజాజ్యోతి ) మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం గా స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుకు .త్వరలో టెండర్లు ఖరారు చేస్తామని రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. దేవాదాయ, అటవీశాఖ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉంటే వినియోగించి వారికి ఆర్థిక సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అలాంటి భూముల్లో సోలార్ ప్లాంటు ద్వారా బోర్లు వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉన్న ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చర్యలను పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా ఇంకో 50 ఎకరాల భూమిని నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో గుర్తించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లాలో టోటల్ సబ్ స్టేషన్స్ 75 ఉన్నాయని సర్వే నెంబర్లు వారీగా నివేదికలు అందజేసే విధంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు సూచించినట్టు చెప్పారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శశికళ, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఏ శంకర్, డి.ఇ చాంద్ షరీఫ్ పాషా, ఎ.డి మోహన్ ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

## – విద్యార్థులకు దుప్పట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ– ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్:08జనవరి(ప్రజాజ్యోతి)దాతల సహకారం మరువలేనిదని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మారేడుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు తూగు వర్గాల వారేనని, వారికి సేవలు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారేడుపల్లి లయన్స్ క్లబ్ వారు పాఠశాలకు ఇప్పటికే రెండు సార్లు సేవలు అందించారని గుర్తు చేశారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుంకి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సేవలు చేయడమే క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేస్తామని చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, గోపికళ, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, ఉపాధ్యాయులు సత్తయ్య, అమృతమ్మ, నవిత, నాగరాజు, భాస్కర్, సంతోషి మాత, నాయకులు దయానంద్ రెడ్డి, ఆదర్శ కమిటీ కన్వీనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## రంగవల్లులు సంప్రదాయానికి ప్రతీకలు

- చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రంగవల్లుల పోటీలు

**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):** రంగవల్లులు సంప్రదాయానికి ప్రతీకలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా







సాధికారకత ఇతివృత్తం పై సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కళాశాలలో రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు వివిధ రంగవల్లులు చీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత మాట్లాడుతూ..సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు వసుధైక కుటుంబం అనే భావనకు రథ సారథులని అన్నారు. రంగవల్లులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.రమేష్ బాబు, డా. సూర్య నారాయణ, డా.విజయలక్ష్మి తులసి శ్రీ మది విష్ణు ప్రియ రాగిని, కాగిరి, స్వర్ణలత, నాగ మని, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## జొన్న పంట పై కత్తెర పురుగు, మొగిలి పురుగ ఆశించే తెగుళ్ల గురించి రైతులకు పలు సూచనలు

**కల్హేర్. 8. జనవరి(ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం లోని కృష్ణాపూర్ గ్రామాన్ని నారాయణఖేడ్ ఏ డి ఏ నూతన్ కుమార్, ఏ.వో.కృష్ణవేణి బుధవారం రైతుల కు



చెందిన పంట పొలాలను సందర్శించారు. రైతులు స్థానికంగా సాగు చేస్తున్న జొన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు ప్రస్తుతం జొన్న పంట ఒక నెల నుంచి 50 రోజుల దశలో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు గుర్తించారు. జొన్న పంటపై మొగి పురుగు, కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించడం జరిగింది. ఆశించిన చీడపురుగులను తొలగించడానికి రైతాంగానికి తగిన మోతాదులో వ్యవసాయ అధికారులు చెప్పినటువంటి క్రిమిసంహారిక మందులు పిచికారి చేయాలని రైతుకు సూచించారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారులకు సమాచారం అందించి తమ జొన్న పంటలను రక్షించుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి. స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ రాము కి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా లో "మోనో తరిలం కంపెనీ"లో రాము అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేస్తూ ఉండేవాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల డ్రైవర్ గ రాము విధులకు వెళ్లడం మానేశాడు."మోనో తరిలం కంపెనీ" లో ఓనర్ హరిలాల్, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం ఇవ్వకుండా డ్రైవర్



రాము ని ఇబ్బంది పెట్టారు. రావలసిన మొత్తం 60,000/- రూపాయల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ రాము కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్ హరిలాల్ తో మాట్లాడి రాము కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన రెండు నెలల వేతనం 60, వేల రూపాయలు డ్రైవర్ రాము కి ఇప్పించడం జరిగింది. డ్రైవర్ వి.జె రాము, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కేపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### చూపరులకు నయనానందాన్ని కలిగించిన ముగ్గులు

**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి 5000 రూపాయలు,



రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లను అందించారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి,08, (ప్రజాజ్యోతి):** సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే



పండుగలు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం శేరిలింగంపల్లి ఎంఐజి డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ.%%.పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశు భ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి



మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు.ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కవిత,కళాశాల సిబ్బంది మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

### బాలానగర్ డివిజన్ అభివృద్దే మాకు ముఖ్యం
### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**బాలానగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పక్కనే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్,



ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్, ముక్తార్ అహ్మద్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, రవిగౌడ్, కుమార్, సదాగౌడ్, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శివశ్రీ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఐఎఫ్ పి బోర్డు ప్రారంభోత్సవం

**పరిగి, జనవరి 08 (ప్రజాజ్యోతి):** శిక్షణ ఫౌండేషన్ శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐ ఎఫ్ పి ప్యానెల్ బోర్డును పరిగి మండలం రంగంపల్లి పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ సంస్థ





సీనియర్ మెంటార్ నాగరాజు ఆధ్వర్యంలో మండల విద్యాధికారి గోపాల్ ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ గోపాల్ మాట్లాడుతూ శిక్షణా ఫౌండేషన్ వారు రంగంపల్లి పాఠశాలకు డిజిటల్ టీవీని అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బి కృష్ణయ్య, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్ సమంత రమేష్ హనుమంతు కవిత తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలి

### యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు
### డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన బాలానగర్ సీఐ నరసింహరాజు

**బాలానగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బాడీ



గ్యారజ్ జిమ్ లో బాలానగర్ పోలీసులు డ్రగ్స్, సైబర్ నేరాలపై మంగళవారం సాయంత్రం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు ప్రమాదకరమన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, యువత టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని తెలిపారు. అంతేకాక గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే



వెంటనే సమీప పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హాజీ మియా, ఏఎస్ఐ ఆంజనేయులు, జిమ్ నిర్వాహకులు ఇనాయత్ ఖాన్, ఓమర్ షరీఫ్ ఇతరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల టి యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మోమిన్ పేట్ జనవరి 8 (ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయుల టి యు టి ఎఫ్ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగిందని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు బుధవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో





జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో టి యు టి ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెలగాలని వారు సూచించారు విద్యార్థులను అనుసంధానం చేసుకొని వారికి సరైన విద్య నేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాష్ట్ర కార్యదర్శి దేవనాయక్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జంప్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఎంఈఓ బి మల్లేశం మండల అధ్యక్షులు విజయకుమార్ మర్పల్లి మండల టి యు టి ఎఫ్ అధ్యక్షులు కార్యదర్శులు శమంత సంధ్య శైలజ గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు

## పరిగి అభివృద్ధికి శిలాఫలకాలు, శంకుస్థాపనల ఆర్భాటాలేనా....!!

- **పరిగి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరం**
- **వెనుకబాటుకు కారణం ప్రజా ప్రతినిధులా నాయకత్వ లోపమా, అధికారుల అలసత్వమా**
- **కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా, ప్రజలు ప్రశ్నించకపోవడమా**
- **పూర్వ రంగారెడ్డి జిల్లా పై ఉన్న వివక్షత స్పష్టంగా కనబడుతుంది**

**-ముకుంద నాగేశ్వర్, టీజేపీసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా**

**పరిగి, జనవరి 08 (ప్రజాజ్యోతి):** శిలాఫలకాలు శంకుస్థాపనల ఆర్భాటాలే కాకుండా సకాలంలో పనులు పూర్తి చేస్తే బాగుంటుందని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. చేవెళ్లలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరమై ఉత్తర తెలంగాణకు కొంతవరకు నీళ్లు ఇచ్చినా పూర్వ రంగారెడ్డి జిల్లాకు, పరిగికి మాత్రం నీళ్ళు ఇవ్వడానికి ఇప్పటివరకు ఎటువంటి పనులను ప్రారంభించలేదని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ బుధవారం ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. 2015లో అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పాలమూరులో ప్రారంభించినా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్, ఇతర కాలువల పనులు పరిగి నియోజకవర్గంలో ఇప్పటికీ ప్రారంభం కాలేదని అన్నారు. పరిగిలో 2015లో అప్పటి మంత్రి ప్రస్తుత శాసన మండలి విప్ మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేసిన రైతుబజార్ పనులు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదని, 2015లో అప్పటి అలాగే ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేసిన ఆరు నెలలలో పూర్తి కావాల్సిన రాఘవపూర్- నంచర్ల రహదారి పనులు పూర్తి కావడానికి సుమారుగా 8 సంవత్సరాలు పట్టడం పాలకుల అలసత్వానికి నిదర్శనం అని ముకుంద నాగేశ్వర్ అన్నారు.

2018లో అప్పటి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేసిన లక్నాపూర్ ప్రాజెక్టు సుందరీకరణ పూడికతీత పనులు ఇప్పటికీ సంపూర్ణంగా పూర్తి కాలేదని, పరిగిలో 2022లో అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసిన మోడల్ రైతు వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయని తెలిపారు. పరిగి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, బీసీ, మైనారిటీ గురుకులాల భవనాలు, ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు ఇప్పటికీ శంకుస్థాపనకు కూడా నోచుకోలేదని టీజేఏసీ చైర్మన్ గుర్తుచేస్తూ సుమారుగా 20 లక్షల ఎకరాలకు పైగా నీరు అందుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లాకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ఏదుల నుండి నీళు



తీసుకెళ్ల డానికి మంత్రివర్గం ఆమోదం తెలపడం నిధులు కేటాయించడం పూర్వ రంగారెడ్డి జిల్లాలో కృష్ణా నది నుండి ఇప్పటికీ ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వనప్పటికీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పరిగి నియోజకవర్గంలో లక్ష్మీదేవి పల్లి దగ్గర ఇప్పటికీ ప్రారంభించక పోవడం ప్రభుత్వ పెద్దలకు పూర్వ రంగారెడ్డి జిల్లా పై ఉన్న వివక్షత స్పష్టంగా కనబడుతుందని ముకుంద నాగేశ్వర్ ఆరోపించారు. పార్టీ ఏదైనా అభివృద్ధి విషయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులను చూసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు సిగ్గు తెచ్చుకోవాలని ఘాటుగా స్పందించారు. ఏ పార్టీ ప్రభుత్వం అయినా ప్రజల పన్నులతో చేస్తున్న అభివృద్ధి పనులలో అలసత్వం, ప్రజాధనం దుర్వినియోగం, నిధుల కేటాయింపులో కొన్ని ప్రాంతాలపై వివక్ష చూపడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని సూచించారు. పరిగి అభివృద్ధిలో వెనుకబాటుకు కారణం ప్రజా ప్రతినిధుల నాయకత్వ లోపమా లేక అధికారుల అలసత్వమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా లేక ప్రజలు ప్రశ్నించకపోవడమా, కారణం ఏదైనా పరిగి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం బాధాకరం అని ముకుంద నాగేశ్వర్ అసహనం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ నాంపెల్లి బిజెపి పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం

**ప్రజా జ్యోతి జగిత్యాల అర్బన్ 8**
ప్రజా ప్రభుత్వం కాదు అరాచక ప్రభుత్వం, అప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజల నడ్డివిరిచే ప్రభుత్వం అని మండిపడ్డారు. చీమలు పెట్టిన పుట్టలో విష సర్పం ల దూరింది సంజయ్ కుమార్. ఇప్పుడు నేను కాంగ్రెసులో చేయాలేనని అంటున్నాడు. మరి కాంగ్రెస్ లో




చేరనప్పుడు కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కి ఎలా వెళ్తారు. అని ప్రశ్నించడం జరిగింది. ఏదైనా ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే అని కొనియాడారు. రైతన్న చేతులకు సంకెళ్లు వేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ %ణతీ%. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, సిరికొండ రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజం, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ సింగ్, సింగం పద్మ, పుష్ప రెడ్డి, మామిడాల కవిత రాజగోపాల్, పిండేరు శ్రవణ్, మరిపల్లి సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మందు బాటిల్ తో దర్శనమిచ్చిన మున్సిపల్ కమిషనర్

- ఉన్నత స్థాయి అధికారి మందు బాటిల్ తో వేడుక
- సిబ్బందిని సైతం వేడుకకు తీసుకెళ్లిన మున్సిపల్ కమిషనర్
- పట్టణ ప్రజల్లో సార్వత్ర విమర్శలు

**కోరుట్ల జనవరి 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాల్సిన ఓ అధికారి కిందిస్థాయి సిబ్బందితో కోరుట్ల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి చేసిన సరదాల వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాగా కోరుట్ల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని సదురు వ్యక్తితో కేక్ కట్ చేయించి మద్యం బాటిళ





ల సైతం సంబరాలు జరుపుకున్న మున్సిపల్ కమిషనర్ తిరుపతి పై సార్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. మున్సిపల్ కమిషనర్ గా ఉండి ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉండాల్సిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి విషయంలో పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకలను మద్యం బాటిల్లతో జల్సాలు చేసిన వీడియోలు చరవానిలో వైరల్ అయ్యాయి. ఈ విషయాలు ఉన్నతాధికారులకి తెలిసిందో లేదో అనే విధంగా కోరుట్ల పట్టణ ప్రజల్లో ఓ ప్రశ్నగా మారింది. జిల్లాస్థాయి అధికారులకు తెలిసిన కూడా సదరు అధికారిపై చర్యలు తీసుకోవడంలేదా అనే ప్రశ్నలు సైతం వెల్లువెత్తుతున్నాయి. మద్యం బాటిల్లతో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ తిరుపతి పై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాల్సిందే.

## ఛీ.... ఛీ... ఇదేమి రోడ్డు

- దుమ్మెత్తి పోస్తున్న మొగిలిపేట రోడ్డు

**మల్లాపూర్ జనవరి 08,ప్రజాజ్యోతి :**



మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట ప్రధాన రహదారి గుంతల మయం కావడం తో గత నాలుగు నెలల క్రితం మరమ్మత్తుల పేరిట దూమ్ము తో కూడిన కంకర వేసి పనులు అర్ధంతరంగా నిలిపి వేసినారు. అటు నిర్మల్ జిల్లా రాక పోకలకు కూడ ఇదే దారి ప్రధానము కావడం తో వాహనాల రద్ది జోరు గా కొనసాగడం వలన దుమ్ము చెలరేగి ఇండ్ల లోకి చేరడం, రహదారి పై కాలుష్యం నిండుకోవడంతో ప్రజలు అనారోగ్యలకు గురి అవుతున్నారు. దుమ్మెత్తి పోస్తున్న రోడ్డు తో ఈ సంక్రాతి కి తమ ఇండ్లలో పిండి వంటలు చేసుకొనేది ఎలా అంటూ మహిళలు వాపోతున్నారు. ఛీ... ఛీ... ఇదేమి ఊరు.. ఇదేమి దారి అంటూ పలు గ్రామస్తులు చిత్కారించుకుట్టున్నారని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు పక్కన నివాసం ఉంటున్న వాళు ళ్శ్వాస కోశ రోగాల బారిన పడక ముందే అధికారులు పాలకులు పరిశీలించిదారికి పూర్తి స్థాయిలో మారమ్మతులు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

### త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

### స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

**కరీంనగర్ బ్యూరో,జనవరి 8, (ప్రజాజ్యోతి)**
రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన




నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు.సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు.రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు



పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది.భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది,ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ఉస్త తీవఎఉశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకుగాను జిల్లాలో 20 ఎకరాలను గుర్తించినట్టు తెలిపారు. చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి చిగురుమామిడి, కొండాపూర్, సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని గుర్తించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అన్ని మండలాల్లోనూ స్వయం సహాయక బృందాలు ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ భూమిని గుర్తిస్తామని తెలిపారు.కరీంనగర్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీధర్, డీఎఫ్ఓ బాలమణి, డిఆర్ఓ పవన్ కుమార్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### స్వయంగా రక్తదానం చేసిన కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**
రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని





జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. సరైన సమయంలో రక్తం లభించక మరణాలు సంభవించే అవకాశం ఉందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య, ఏవో మనోహర్ రెడ్డి, పిఓ చంద్రయ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్-రోడ్ సేఫ్టీ పై అవగాహన

**ధర్మపురి (జనవరి 08)ప్రజా జ్యోతి :**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి యస్ ఆదేశాల మేరకు ధర్మపురి సి ఐ ఏ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎస్సై పి ఉదయ్ కుమార్, ఆర్ యస్ ఐ జి దినేష్, పీసీ లు జి రాజేందర్ , జి నవీన్ కుమార్ జాతీయ రోడ్డు భద్రత నెల సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలో గల మగ్గిడి గురుకుల



జూనియర్ కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, మైనర్ రైడింగ్ వల్ల జరుగు ప్రమాదాలను వివరించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అంతేకాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ పట్ల అవగాహన కల్పించినారు. ఇంటర్నెట్ వాడకం పెరుగుతున్న కొద్దీ, సైబర్ దాడులు, మోసాలు, డేటా లీకులు, హ్యాకింగ్ వంటి సమస్యలు పెరిగాయి. సైబర్ అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఈ రకమైన ముప్పుల నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన సూచనలు,పరిష్కారాలు తెలిపినారు. ఈ సదస్సులో మగ్గిడి గురుకుల జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి ఉదయ్ కుమార్ తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి, జనవరి 8, ప్రజా జ్యోతి :**
పట్టణంలోని ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి అధికార యంత్రాంగం నిఘ పెట్టింది. గత కొన్ని రోజుల నుండి మేడిపల్లి వైపు నుండి నిజామాబాద్ వైపు లారీలలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని సమాచారంతో బుధవారం ఉదయం రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ కలిసి పట్టణ శివారులోని మారుతీ నగర్ వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా కోరుట్ల వైపు నుండి అనుమానాస్పదంగా లారీని తనిఖీ చేయగా అందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నామని దిలీప్ అనే డ్రైవర్ తెలిపినాడు. డ్రైవర్ దిలీప్ ఆర్మూర్ కు చెందిన పల్లెపు రాజన్న దగ్గర లారీ డ్రైవర్ గా చేస్తున్నానని తెలిపినాడు. యధావధిగా అధికార యంత్రాంగం దొంగతనంగా ఇసుకను లారీలో నింపుకొని వచ్చుచుండగా గమనించిన పోలీసులు లారీని ఇసుకతో పట్టుకొని రెవెన్యూ శాఖ సిబ్బంది పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ లారీ డ్రైవర్ పై, లారీ యజమాని రాజన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఇకనుండి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను లారీలలో గాని ట్రాక్టర్లలో గాని నింపుగా వచ్చినచో వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిన పోలీసులు.




## కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టి మోర్చా నేతలు

**అడ్డుకున్న పోలీసులు ఎస్టి మోర్చ నేతల అరెస్ట్**
**కాంగ్రెస్ రౌడీయిజం చేస్తే మా తడాఖా చూపెడతాం**
**ఎస్ టి మోర్చా నేతలు శ్రీకాంత్ నాయక్ , కట్ట రాజ్ కుమార్**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 8, (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. బిజెపి స్టేట్ ఆఫీసు పై కాంగ్రెస్ గుండాలు దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టి మోర్చ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదని, మా తడఖా కూడా చూపెడతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మానకొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు ఎస్.అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షులు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ సి డి ఎస్, సిడిపిఓ ఆధ్వర్యంలో అన్నప్రాసనలు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం

**ప్రజా జ్యోతి: జగిత్యాల జనవరి, 8**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున ఐసిడిఎస్ సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నపాసాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఐదు నెలల నుండి 9 నెలల గర్భిణీలకు శ్రీమంతాలు, ఆరు నెలల నిండిన పిల్లలకి అన్నప్రాసన మరియు రెండు సంవత్సరాల ఆరు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం చేస్తూ, పిల్లలకి చలికాలంలో సీజనల్గా వచ్చి వ్యాధుల గురించి మరియు పిల్లలను వెచ్చదనంగా ఉంచాలని ప్రతిరోజు వేడివేడిగా ఆహారం వండుకొని తినాలని చల్లటి పదార్థాలను తీసుకోవద్దని మరియు మన ఇంటి చుట్టుప్రక్కల శుభ్రంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో నుండి బయటకు వెళ్లి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులు కడుకోవాలని సీజన్లో దొరికే ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని ఆకుపచ్చ రంగులో ఉన్న కాయగూరలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని మరియు వీలైనంత వరకు మాంసకృత్తులు తక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు అయోడిన్ ఉప్పుని వాడాలని నువ్వులు బెల్లము కొబ్బరి పల్లీలు ప్రతి గర్భిణీ బాలింత మరియు కిషోర్ బాలికలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు ప్రతి నెల గర్భిణీ బాలింత సున్నా నుండి ఆరు సంవత్సరాల పిల్లలు ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు పిల్లల బరువులు పొడవులు చూయించుకొని పిల్లలు వయసుకు సరిపడ పొడవు బరువు ఉన్నారా లేదా తెలుసుకొని తక్కువ బరువులో ఉంటే పిల్లలకి హాస్పటల్ చెకప్ లు వాళ్ళకి తగిన జాగ్రత్తలు సూచనలు అందుకోవాలని అంగన్వాడీ లో ఉండవలసిన పిల్లలు ప్రైవేట్ స్కూల్ కి పంపకుండా అంగన్వాడిలో అందే సేవలు అందుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెచ్ఓ ప్రేమల, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం లు భాగ్యలక్ష్మి , రజిత, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి రాణి, ఉపాధ్యాయులు గ్రామ పంచాయితీ సెక్రెటరీ టి. రాజేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**టేకులపల్లి/ జనవరి 08,(ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్



పార్టీని 36 గ్రామపంచాయతీల అభ్యర్థులను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని వారు అన్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు తొమ్మిదవ మేల్ , రోళ్లపాడు, బేతంపూడి , గోలియా తండ పంచాయతీలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తిరిగి గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలను కలిసి వారితో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్, మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు , శివకృష్ణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య దోషులను కఠినంగా శిక్షించాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ మెంతెన సంజీవరావు



**టేకులపల్లి/జనవరి 08, (ప్రజాజ్యోతి) :** జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికి పందల చర్య అని, దోషులను కఠినంగా శిక్షించాలి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ కోకన్వీనర్ మెంతెన సంజీవరావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యలతో, భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలను కోవడం అవినీతిపరుల అవివేకమే అవుతుంది తప్ప, హత్యలు, భౌతిక దాడులకు జర్నలిస్టులు భయపడరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తుఏరగాలని ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన అవినీతి కాంట్రాక్టర్ల తీరును, వారికి కాపలా కాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంను తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాల్సిందిగా, జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్యను తెలంగాణ ప్రజా ఫ్రంట్ తీవ్రంగా ఖండించింది. ఈ దారుణంపై దిగ్భ్రాంతి వ్యక్తం వారు వ్యక్తం చేశారు. హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని, హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని కోరారు . జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల మీద ఆందోళన వ్యక్తం చేశారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న జరల్నిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు., ముకేశ్ చంద్రకర్ (31) ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. అవినీతి, గిరిజన సమస్యలపై వార్తలు రాశారు. యూట్యూబ్ ఛానల్ 'బస్తర్ జంక్షన్'ను నడుపుతూ బహుళ ప్రాచుర్యం పొందారు. ఈనెల ఒకటో తేదీ నుంచి ఆచూకీ లేని చంద్రకర్ మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఇలాంటి చర్యలకు నిజాయితీ గల జర్నలిస్టులు ఎవరు భయపడరని ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తూ దోషులకు కఠినంగా శిక్ష పడేలా ప్రభుత్వం పకడ్భందీగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## భాదితురాలకు పదవ తరగతి సర్టిఫికెట్లు అప్పగింత

**టేకులపల్లి/ జనవరి 08,( ప్రజాజ్యోతి) :** పోగొట్టుకున్న పదవ తరగతి సర్టిఫికెట్లను మండల విద్యాధికారి అజ్మీర జగన్ బాధితురాలకు బుధవారం అప్పగించారు. ఎంఈఓ తెలిపిన వివరాల ప్రకారం



టేకులపల్లి మండలం ముత్యాలంపాడు కు చెందిన బానోత్ బద్రమ్మ కొన్ని రోజుల క్రితం పదవ తరగతి సర్టిఫికెట్లను కొత్తగూడెం క్రాస్ రోడ్ వద్ద పోగొట్టుకోవడం జరిగినది. వాటిని గుండాలకు సంబంధించిన వారికి దొరకడంతో మండల విద్యాధికారికి దొరికిన విషయం తెలిపి పదవ తరగతి సర్టిఫికెట్లను ఎంఈఓ కు అందజేశారు. ఆ సర్టిఫికెట్లను వివరాలు తెలుసుకుని బాధితురాలు అయినా బానోత్ బద్రమ్మకు అప్పగించారు. బానోత్ బద్రమ్మ మండల విద్యాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.

## సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

**ఇల్లందు/ జనవరి 8, (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం జిఎం కార్యాలయంలో జిఎం వీసం కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణియులందరికీ ప్రేరణ కలిగేలా సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సంక్షేమానికి సామాజిక సేవకు ప్రతీకగా ఈ నూతన క్యాలెండర్ రూపొందించబడిందన్నారు. ఈ క్యాలెండర్ ప్రతి ఒక ఉద్యోగిలో నూతన ఆనందాన్ని నింపుతుందని, ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది ఏరియాకు కేటాయించిన బొగ్గు లక్ష్యాలను రక్షణతో సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటూ జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజిఎం (ఐఇడి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, డిజిఎం (సర్వే) రాంమూర్తి, సెక్యూరిటి అధికారి అంజిరెడ్డి, ఫైనాన్స్ అధికారి మధుబాబు, అధికారులు దిలీప్ కుమార్, సాయి స్వరూప్, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి జి. యాదగిరి ఉద్యోగులు పాల్గొన్నారు.




# గదుల కేటాయింపు కత్తిమీద సామేనా?

**దరఖాస్తులు లేకుండానే కేటాయింపులా**
**ముందస్తు ప్రణాళిక లోపం... వ్యాపారులకు శాపమా?**
**ప్రాధాన్యత కల్పించాలంటూ స్థల నిర్వాసితుల ఆగ్రహం**
**తమకు అన్యాయం చేస్తే ఊరుకోమని తేల్చి చెప్పిన వైనం**
**ఏకపక్షంగా వ్యవహరించవద్దని సూచనలు?**
**11కు వాయిదా పడిన గదుల కేటాయింపు ప్రక్రియ**

**ఇల్లందు/ జనవరి 8, (ప్రజాజ్యోతి) :** ఇల్లందు మున్సిపాలిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూ. 8 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్ ఎన్నో




ఒడిదుడుకులను అధిగమించి ఎట్టకేలకు పూర్తి అయ్యింది. ఇంతవరకు బాగానే ఉన్నా నిర్మించిన మోడల్ మార్కెట్ లో గదుల కేటాయింపు ప్రక్రియ మాత్రం మున్సిపాలిటీకి కత్తి మీద సాములా మారిందనే చెప్పొచ్చు. మొదట తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కొందరు.. లేదు.. లేదు తమకే ప్రాధాన్యత ఇవ్వాలని మరికొందరు వ్యాపారులు తేల్చి చెప్పడంతో ఏమి చేయాలో తెలియని సంకట స్థితిలోకి మున్సిపల్



అధికారులు, పాలకవర్గ సభ్యులు వెళ్ళారనేది స్పష్టమవుతుంది. మరి ముఖ్యంగా ఇప్పటివరకు మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు కోసం ఎవరిని దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ అధికారులు ఏ వ్యాపారికి సమాచారం ఇవ్వలేదని, అలాంటిది సమావేశం అయినా కొంత సమయానికి ఎలా దరఖాస్తులు ఇవ్వాలని అడగడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఒక వ్యాపారికి ఒకటి కంటే ఎక్కువ షాపులను కేటాయిస్తే



ఊరుకోమని తేల్చిచెప్పినట్లు సమాచారం. ఇలా మున్సిపాలిటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లనే వ్యాపారులకు శాపంగా మారిందని పలువురు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. మోడల్ మార్కెట్ షాపుల కేటాయింపులో స్థల నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని, తమకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్థల నిర్వాసితులు తేల్చి చెప్పారు. దింతో ఒకనొక సందర్భంలో తీవ్ర ఘర్షణ జరిగే పరిస్థితి నెలకొనడంతో స్థల నిర్వాసితులు సైతం దరఖాస్తులు సమర్పించాలని మరోమారు ఈనెల 11న మరల షాపుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలపడంతో శాంతించారు. ఒకనొక పరిస్థితుల్లో కూరగాయల వ్యాపారులకు, స్థల నిర్వాసితులకు తీవ్ర ఘర్షణ జరిగిందనే సమాచారం. ఏదిఏమైనా ఈ నెల 11న జరగనున్న మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు ప్రక్రియ ఎలా జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం

**ఇల్లెందు/ జనవరి 8, (ప్రజాజ్యోతి) :** ప్రజలు క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే అపాయం తప్పదని రొంపేడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని డా. కవిత అన్నారు. భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్



లో భాగంగా బుధవారం మండలంలోని రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 24 ఫిట్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. కవిత ఆధ్వర్యంలో 24 ఫిట్ పరిధిలోని పరిసర ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన, అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని, అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని కావున క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. లేనియెడల క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడలో రక్తం పడటం, మెడ చుట్టూ, సంకలో, గజ్జలో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు అన్నారు. గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని పేర్కొన్నారు. తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ. 1000 ఎకౌంట్ లో వేయడం జరుగుతుందన్నారు. లక్షణాలు ఉన్న వారి వద్ద నుంచి 15 సాంపిల్స్ కలెక్ట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రవి, హెచ్ఇఓ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ఎంపివీ వైరస్ తో జాగ్రత్త: డాక్టర్ నవ్య కాంత్

**కల్లూరు జనవరి 08(ప్రజా జ్యోతి):** చైనా నుండి హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యుమో వైరస్) మహమ్మారి గురించి పలు ఎలక్ట్రానిక్ మరియు ముద్రిత మీడియా వేదికలలో వార్తలు చూస్తూనే ఉన్నాము.2025, జనవరి 3న కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో హెచ్ఎంపీవీ గురించి పేర్కొన్నారు.ఇది శీతాకాలంలో సాధారణ జ్వరం,దగ్గు మరియు జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాస సంబంధిత వైరస్. ఈ వైరస్ ముందుగా ఊపిరితిత్తులు, శ్వాసనాళాలను లక్ష్యంగా చేసుకుంటుంది.ఈ ఇన్ఫెక్షన్ శ్వాసకోశ వ్యవస్థ యొక్క కణాలను దెబ్బతీస్తుంది.ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగించడంతోపాటు,దగ్గు,జ్వరం,ఆయాసం,నీరసం అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది.ఈ ఇన్ఫెక్షన్ బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో,చిన్న పిల్లలు, వృద్ధులలో వేగంగా వ్యాపించి తీవ్రమైన శ్వాసకోశ వ్యాధికి కారణమవుతుంది.ప్రస్తుతం, తెలంగాణలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదు.ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా,ఆరోగ్య శాఖ కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది. హెచ్ఎంపివీ వైరస్ పై డాక్టర్ నవ్య కాంత్ కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది

### చేయవలసినవి:

దగ్గు లేదా తుమ్ము సమయంలో మీ నోరు మరియు ముక్కును రుమాలు లేదా టిష్యూ పేపర్తో కప్పుకోవాలి.సబ్బు మరియు నీరు లేదా ఆల్కహాల్-ఆధారిత శానిటైజర్తో తరచుగా చేతులను శుభ్రం చేయండి.గుంపులతో కూడిన ప్రదేశాలను నివారించండిబీ ఫ్లూ ప్రభావిత వ్యక్తుల నుండి ఒక చేతి దూరం దూరంగా ఉండండి. జ్వరం, దగ్గు లేదా తుమ్ము ఉంటే ప్రజా ప్రదేశాలకు దూరంగా ఉండండి.ఎక్కువగా నీరు త్రాగండి మరియు పోషకాహార ఆహారం తీసుకోండి.వ్యాధి వ్యాప్తి తగ్గించడానికి బాగా గాలి చొరబడే ప్రదేశాల్లో ఉండటం మంచిది.మీరు అనారోగ్యంగా ఉంటే ఇంటిలోనే



ఉండండి మరియు ఇతరులతో కలవడం తగ్గించండి.సరిగా నిద్రపోవడం అవసరం.

### చేయకూడని పనులు :

చేతులు కలపడం.టిష్యూ పేపర్ మరియు రుమాలను నర్వినియోగించడం.అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సమీప సంబంధం కలిగి ఉండడం. కళ్ళు,ముక్కు,నోరు వంటి భాగాలను తరచుగా తాకడం.ప్రజా ప్రదేశాల్లో ఉమ్మడం.వైద్యుని సలహా లేకుండా స్వచ్ఛందంగా మందులు వాడడం.హ్యూమన్ మెటాన్యూమో వైరస్ నివేదికలపై ఆందోళన అవసరం లేదు.రాష్ట్ర ఆరోగ్య శాఖ చైనా నుండి ఉన్న సమాచారం పర్యవేక్షిస్తోంది.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీకి సిద్ధం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

మల్లేమడుగు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. మల్లెమడుగు గ్రామంలో మూడు బ్లాక్ లలో నిర్మిస్తున్న 84 ఇండ్లు, పరిసరాలను కలెక్టర్ తిరిగి క్షుణంగా పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి దశలో ఉన్న చిన్న, చిన్న పనులను రెండు రోజులలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి లోపు అర్హులైన నిరుపేద లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించే కుటుంబాలకి కావలసిన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అదేశించారు. మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ లో 29, నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలకు, అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలికి నివాళులర్పించిన జిల్లా నాయకులు కోరం సురేందర్

**టేకులపల్లి/ జనవరి 08,( ప్రజాజ్యోతి) :** మండల పరిధి మద్రాస్ తండా గ్రామానికి చెందిన పపావత్ రాందాస్ తల్లి పపావత్



కౌసల్య మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ బుధవారం వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, మండల నాయకులు చందర్ సింగ్, కోటి, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఇల్లందు/ జనవరి 8, (ప్రజాజ్యోతి) :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్



(ఏఐటియుసి) ఆధ్వర్యంలో జెకె సివిల్ విభాగం వద్ద ఈనెల 9న జిఎం కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జిఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని కోరారు. జిఎం కార్యాలయం వద్ద సమస్యలపై జరుగు ధర్నాలలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి ఈఎస్ఐకు చెల్లించవలసిన డబ్బులను తక్షణమే మా చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమిస్కిల్డ్, హైలీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యం. శ్రీనివాస్, పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, ప్రణయ్, గంగా, జమున, లీలావతి, కనకతార, ఎల్లమ్మ, సైదా తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలకు హాజరవుతున్న సినీ నటులు

**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి** మధిర పట్టణంలోని సుందరయ్య నగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జరగనున్న ముగ్గుల పోటీలకు సినీ నటులు హాజరవుతున్నారు. సినీ హీరో శ్రీకాంత్, నటీమణులు సురేఖ వాణి, మీనా కుమారి, ప్రవీణ, రజిత, యాంకర్ సుమ కనకాల తదితరులు మధిరకు రానున్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక సుందరయ్య నగర్ లోని అన్నపూర్ణ హెూటల్ రోడ్డులో జరుగుతాయని పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.20వేలు, 2వ బహుమతి రూ.15వేలు, 3వ బహుమతి రూ.10వేలు, 4వ బహుమతి రూ.5 వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క హాజరవుతారని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఎంట్రీ పారాల కోసం, అదనపు వివరాల కోసం, 9652705689 కృష్ణప్రియ, 7036361181 వాణి నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ముక్కోటి ఏకాదశి కి ముమ్మరంగా ఏర్పాట్లు.

**కారేపల్లి, జనవరి 8,ప్రజా జ్యోతి :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారదర్శన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. భక్తుల కొంగు బంగారమై 200 సంవత్సరాల పైగా పూజలందుకుంటూ భక్తుల కోర్కెలు తీర్చుతున్న కారేపల్లి సంత ఆవరణలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం 10వ తేదీన ఉదయం నాలుగు గంటల 8నిమిషాల నుండి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు వరం మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట జనవరి 8(ప్రజా జ్యోతి)**
మోమిన్ పేట మండల కేంద్రం లోగల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యముతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు






సిఎంఆర్ఎఫ్ నిధి వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటుందని తెలియ జేశారు మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ తో కలిసి 11 మంది లబ్ధిదారులకు రూ,, 474000 లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ మాట్లాడుతూ నిరు పెద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ అన్నారు బుధవారం మోమిన్పేట్ మండల కేంద్రంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ బందయ్య సుభాష్ గౌడ్ ఏరాజ్ పాషా మహేందర్ చారి,సత్యనారాయణ గౌడ్ ఎజాజ్ పటేల్,రవి శ్రీశైలం వెంకట్ రెడ్డి,జనార్దన్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీల సీట్లకు భర్తీల ఆహ్వానం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 8,**
సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బ్యాక్లాగ్ ( ఖాళీ సీట్లకు ) దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బిక్షపతి తెలిపారు. దరఖాస్తుదారులు తేదీ 01/02 2025 వ తారీకు లోపు గా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదానికి అవసరమయ్యే కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, పాస్ ఫోటో ఇందుకు అవసరం ఉన్నట్లు వివరించారు ఐదవ తరగతి అలాగే బ్యాక్లాగ్ వేకెన్సీ కి సంబంధించిన అడ్మిషన్ల కొరకు తేదీ 23/02/2025 వ రోజున ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

## నర్సరీని పరిశీలించిన ఏపీఓ రాజకుమార్

జహీరాబాద్, జనవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గ మండల కేంద్ర
ఝరాసంగం గ్రామాల్లో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఏపీఓ రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఝరాసంగం శివారులో ఏర్పాటు చేసిన నర్సరీని ఏపీఓ



బుధవారము సందర్శించారు. నర్సరీలో ఏయే మొక్కలు పెంచు తున్నారో పరిశీలించారు. మొక్కలకు ఎప్పటి కప్పుడు నీళ్లు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిచ్చిమొక్కలు పెరిగితే వెంటనే తొలగించాలని, వాచర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నర్సరీల పై షెడ్‌నెట్లను మొక్కలకు గాలి తగిలేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త భవనంలోకి లైబ్రరీ

**- పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 8:**
కౌడిపల్లి లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం లైబ్రరీలో కొనసాగుతుండడంతో శిథిలావస్థకు చేరిన లైబ్రరీని పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలోకి మారుస్తుండడంతో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



సుహాసిని రెడ్డి పరిశీలించారు. పాత గ్రంథాలయం పాఠకులకు అనువుగా లేకపోవడంతో కొత్త భవనంలోకి మారుస్తున్నామన్నారు. లైబ్రరీలో కొనసాగుతున్న పంచాయతీ రాజ్ భవనాన్ని పక్కనే ఉన్న మరో భవనంలోకి షిఫ్ట్ చేసి లైబ్రరీని కొనసాగించాలన్నారు. పాఠకులకు లైబ్రరీ అందుబాటులో ఉంటే పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వంశి కృష్ణ, జకిరుద్దీన్, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

**స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి.. త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
బుధవారం ఉదయం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.
ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో



టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి



అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతంఅవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.
ప్రధానమంత్రి పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.
వీడియో సమావేశంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 4 ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు, ఇంకనూ 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో తదుపరి చర్యలకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "ఐఐఎంసిలో డిజిటల్ ఇన్నోవేషన్స్ పై నేషనల్ కాన్ఫరెన్స్"

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
IIMC 2025 జనవరి 9 & 10 తేదీల్లో కళలు, సామాజిక శాస్త్రాలు, పరిశోధన మరియు సాంకేతికతలో డిజిటల్ ఆవిష్కరణలపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తుంది. ప్రతిష్ఠాత్మకమైన IIMC డిగ్రీ & PG కాలేజ్ లో జనవరి 9 మరియు 10, 2025 తేదీలలో కళలు, సామాజిక శాస్త్రాలు, పరిశోధన మరియు సాంకేతికతలలో డిజిటల్ ఆవిష్కరణలపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమం మిశ్రమంగా నిర్వహించబడుతుంది.
వ్యక్తిగతంగా మరియు వర్చువల్ భాగస్వామ్యంతో దేశంలోని ప్రఖ్యాత పండితులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యావేత్తలు, పరిశోధకులు మరియు విద్యార్థులు వివిధ విద్యా విభాగాలపై డిజిటల్ టెక్నాలజీల రూపాంతర ప్రభావాన్ని అన్వేషించడానికి.ఈ సదస్సును చైర్మన్ ప్రొఫెసర్ వి.విశ్వనాథం ప్రారంభిస్తారని, సంప్రదాయ విద్యా విధానాలను పునర్నిర్మించడంలో డిజిటల్ ఆవిష్కరణల పాత్ర అనే అంశంపై కీలకోపన్యాసం చేయనున్నారు. ఈ ఈవెంట్‌లో విభిన్న రంగాలకు చెందిన ప్రముఖ నిపుణులచే ప్యానెల్ చర్చలు, కీలక ప్రసంగాలు మరియు పేపర్ ప్రెజెంటేషన్‌లు ఉంటాయి, డిజిటల్ సాధనాలు కళలు, సామాజిక శాస్త్రాలు మరియు పరిశోధన పద్ధతుల్లో ఎలా విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయో హైలైట్ చేస్తుంది. రెండు రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా పరిశోధకుల అనేక పత్ర సమర్పణలు ఉంటాయి. "సాంస్కృతిక వారసత్వ సంరక్షణపై డిజిటల్ మీడియా ప్రభావం" నుండి "సామాజిక శాస్త్ర పరిశోధనలో బిగ్ డేటా పాత్ర" వరకు అంశాలు ఉంటాయి. పేదరికం, లింగ అసమానత మరియు మానసిక ఆరోగ్యం వంటి సమకాలీన సామాజిక సమస్యలను పరిష్కరించడానికి మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ మరియు వర్చువల్ రియాలిటీ వంటి డిజిటల్ సాధనాలు ఎలా ఉపయోగించబడుతున్నాయో ఈ ప్రదర్శనలు చూపుతాయి.
వివిధ సంస్థల నుండి విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులు సహా అనేకమంది పాల్గొనేవారిని ఈ సదస్సు ఆకర్షిస్తుంది.
ఇది జనవరి 10న ముగింపు సమావేశంతో ముగుస్తుంది, ఇందులో పాల్గొనే వారందరికీ వారి సహకారానికి గుర్తింపుగా సర్టిఫికెట్లు పంపిణీ చేయబడతాయి. ఉత్తమ పత్ర సమర్పణకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులుగా వరుసగా రూ.4000/-, రూ.3000/- మరియు రూ.2000/- నగదు బహుమతులు అందుతాయి.
ప్రిన్సిపల్ శ్రీ కె.రఘు వీర్ మాట్లాడుతూ, "డిజిటల్ టెక్నాలజీలు కళలు, సామాజిక శాస్త్రాలు మరియు పరిశోధనలను ఎలా పునర్నిర్మిస్తున్నాయనే దానిపై అర్థవంతమైన సంభాషణలను పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యం. ఇది పాల్గొనేవారికి వారి జ్ఞానాన్ని పంచుకోవడానికి, సహకరించడానికి ఒక వేదికను అందిస్తుంది. . మరియు డిజిటల్ యుగంలో కొత్త అవకాశాలను అన్వేషించండం,దేశవ్యాప్తంగా ఉన్న విద్వాంసులను సమర్థవంతంగాపాల్గొనేలా చేస్తుంది. వివిధ విభాగాలలో డిజిటల్ సాంకేతికతల యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రపై విలువైన అంతర్దృష్టులను అందించడం ద్వారా ఒక ముఖ్యమైన విద్యావిషయక కార్యక్రమంగా వాగ్దానం చేస్తుందని. డిజిటల్ ఆవిష్కరణల సామర్థ్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా పాల్గొనేవారిని వారి విద్యా మరియు వృత్తిపరమైన సాధనలలో ఈ సాధనాలను ఏకీకృతం చేయడానికి ప్రోత్సహిస్తుందని తెలియజేశారు.

## బిగ్'సి' లో సంక్రాంతి సందర్భంగా వినూత్న ఆఫర్లు

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల లోనే నెంబర్.1 మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి'.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. సంస్థ ఫౌండర్ & సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి ఈ ఆఫర్ల వివరాలను వెల్లడించారు. బిగ్ సి లో ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు విలువగల మొబైల్ ప్రొటెక్షన్ తో పాటు, రూ.5.999 విలువగల స్మార్ట్ వాచ్ లేదా రూ.1,799 విలువగల ఎయిర్ బడ్స్ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఆవిష్కరించబడిన OPPO Reno 13 మొబైల్స్ తమ అన్ని బిగ్ సి షోరూమ్స్ లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మొబైల్స్ కొనుగోలు



సంక్రాంతి ఆఫర్లను ఆవిష్కరిస్తున్న బిగ్ 'సి' సంస్థ ఫౌండర్ మరియు సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి

పై రూ.7990 విలువగల స్విస్ మిలిటరీ స్పీకర్ తో పాటు వన్ ఇయర్ మొబైల్ ప్రొటెక్షన్ మరియు రూ.5000 వరకు ఇన్స్టంట్ కాష్ బ్యాక్ అందిస్తున్నామని తెలిపారు.
పై ఆఫర్లతోపాటు క్రింద పేర్కొన్న ఆఫర్లు కూడా మొబైల్స్ కొనుగోలుపై అందిస్తామని పెర్కొన్నారు.
మొబైల్ కొనుగోలుపై రూ. 15,000 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్.
Branded Accessories 2 51%
C ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.
G Iphone మొబైల్ కొనుగోలుపై రూ.5,000 వరకు ఇన్స్టంట్ డిస్కౌంట్
Vivo & Oppo మొబైల్స్ కొనుగోలుపై UPTO 10% వరకు క్యాష్ బ్యాక్
★ Oneplus & Realme మొబైల్స్ కొనుగోలుపై రూ.3,000 వరకు ఇన్స్టాంట్ డిస్కౌంట్
G MI మొబైల్స్ కొనుగోలుపై రూ.5,000 వరకు ఇన్స్టంట్ డిస్కౌంట్
అంతే కాకుండా ఎ.టి.యం కార్డుపై ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్, ఎయిర్ కండీషనర్ లు కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పండుగను, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడం బిగ్'సి' ఆనావాయితీ అని, అలాగే ఈ సంక్రాంతి సందర్భంగా కూడా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోందని ఆయన తెలిపారు. ప్రజానీకమంతా ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## దేశంలో పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు

సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్టీ సింగ్‌రావు తెలిపారు. హర్యానాలో ఇప్పటివరకు ఒక్క హెచ్ఎంపీవీ కేసు రికార్డవలేదని.. అయితే, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో స్క్రీన్ చేస్తున్నారు. దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు వచ్చే రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వాటిని స్క్రీన్ చేయడంతో పాటు పలు రాష్ట్రాల్లో రోగులను ఉంచేందుకు ఐసోలేషన్ వార్డులను సైతం సిద్ధం చేస్తున్నారు. హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా లేని వ్యక్తులకు ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల్లో ఎక్కువగా వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది.
గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## కేటీఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## ఏకకాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఐటి దాడులు

యజమానులకు చెందిన ఇళ్లల్లోనూ, కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రియల్ లైఫ్ బంటి, బబ్లీ కేసులో ఐటీ సోదాలు నిర్వహిస్తోంది. భువనేశ్వర్‌లో అరెస్ట్ అయిన హన్సిత , అనిల్ కుమార్ మహంతి కేసులో సోదాలు కొనసాగుతున్నాయి. ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ పీకే మిశ్రకు అల్లుడు, కూతురు అని చెప్పుకుంటూ హన్సిత, అనిల్ వసూళ్లకు పాల్పడ్డారు. మొత్తం 12 ప్రాంతాల నుంచి రూ.100 కోట్లకుపైగా వీరుఇద్దరు వసూళ్లకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ పేరుని వాడుకున్న హన్సిత, అనిల్.. ప్రభుత్వంలో పనులు చేయిస్తామంటూ పలు కంపెనీల నుంచి డబ్బులు వసూలు చేశారు. రెండు రోజుల క్రితం భువనేశ్వర్‌లో హన్సిత, అనిల్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా వీరి నుంచి కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. హన్సిత, అనిల్ ఇచ్చిన సమాచారంతో 12 ప్రాంతాల్లో ఐటీ సోదాలు చేపడుతోంది. హైదరాబాద్, ఆంధ్ర, భువనేశ్వర్, ఢిల్లీ, ఝార్ఖండ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. వసూళ్లు చేసిన డబ్బులతో హన్సిత, అనిల్ లగ్జరీ లైఫ్‌ను ఎంజాయ్ చేసినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. లగ్జరీ కార్లు , అధునాతన విల్లాలతో పాటు లైఫ్‌ను ఎంజాయ్ చేశారు హన్సిత, అనిల్. ఇన్కమ్ టాక్స్ లేకుండా చేస్తానంటూ కంపెనీల నుంచి వసూల్లో పాల్పడ్డారు వీరిద్దరు. టాక్స్ ఎగ్గొట్టేందుకు హన్సిత, అనిల్‌లకు కంపెనీలు పెద్ద మొత్తంలో లంచాలు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగానే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ఈ ఇద్దరికి ముడుపులు ముట్టజెప్పినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆంధ్ర, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పలు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. ఎవరెవరైతే ఈ జంటకు లంచాలో అప్పజెప్పారో వారి ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967